# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

www.udyamakeratam.com

UDYAMA KERATAM TELUGU DAILY



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు

జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



9.5.2025 శుక్రవారం Friday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 344 | పేజీలు : 9 Pages : 9 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy





## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే

# నూకలు చెల్లినట్లే

భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా.. అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతుంది. మా వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో మీ ఉనికి లేకుండా చేయగలరు.. అని ఉగ్రవాదులను రేవంత్ రెడ్డి హెచ్చరించారు. "భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరు. భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని చెప్పారు. మా శాంతిని, శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉంది. వారికి భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్" అంటూ ముగించారు. - హైదరాబాద్, ఏప్రిల్ 10



**భారత్ వైపు చూడాలంటే భయపడాల్సిందే**

- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
- ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీలో సిఎం రేవంత్

మిగతా 2 లో

# బీఎల్ఏ వరుస దాడులు

### ఐఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం



బీఎల్ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఏఎల్) దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. 04

## ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం

కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి




04



## పుట్టిన పాపకు సిందూర్ పేరు

బీహార్‌లో ఓ కుటుంబం నిర్ణయం 02



02

## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా?

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ

02



## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

- 109 దేశాల నుంచి కంటెస్టెంట్‌ల రాక



02

## మెడికల్ కాలేజీ ద్వారా ఉచిత వైద్యం



- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు

03



## బండి కార్యాలయానికి బెదిరింపులు

- నాదర్‌గుల్ నుంచి కాల్ వచ్చినట్లు గుర్తింపు
- రంగంలోకి దిగి కెపి రావు అనే వ్యక్తి అరెస్ట్

కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయంలో ఓ అపరిచితుడి ఫోన్ కాల్ కలకలం రేపింది. కార్యాలయ సిబ్బంది తన పని చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. విచారణలో ఆ కాల్ ఆదిభట్ల లోని జయసూర్యనగర్ ప్రాంతానికి చెందిన కేపీ రావు అనే వ్యక్తి నుండి వచ్చినట్లు గుర్తించారు. 02

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షిత రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా



### పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ

**న్యూఢిల్లీ, మే 8 :** భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# బండి కార్యాలయానికి బెదిరింపులు

**న్యూఢిల్లీ, మే 8 :** తాను చెప్పిన పని చేయాలని.. లేకుంటే మీ సంగతి చూస్తాంటూ ఓ అజా&రుతత వ్యక్తి న్యూఢిల్లీలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి గురువారం ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయం వెంటనే స్పందించింది. ఈ బెదిరింపులపై ఆయన కార్యాలయం.. హైదరాబాద్‌లోని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుకు ఫోన్ చేసి వివరించింది. దాంతో సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు.. పోలీసులు రంగంలోకి దిగారు. ఆ క్రమంలో ఈ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి ఎక్కడి నుంచి ఫోన్ చేశాడంటూ.. సెల్ టవర్ల ఆధారంగా విచారణ చేపట్టారు. దీంతో ఆదిభట్ల పరిధిలోని నాదర్ గుల్ సమీపంలో జయసూర్యనగర్‌కు చెందిన కేపీ రావు.. ఈ ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కేపీరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఆ తర్వాత అతడిని పోలీసులు విచారిస్తున్నారు. అయితే గతంలో సైతం కేపీ రావు.. లంచాల కోసం పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు- పలువురు రాజకీయ నాయకులకు ఈ తరహా ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడే వారని పోలీసుల విచారణలో గుర్తించారు.

# అందాల పోటీలకు వేదిక

### 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక

**హైదరాబాద్, మే 8:** ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు-, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.

# బలూచీలో ఊపందుకున్న స్వాంతత్ర్య పోరాటం

### పాక్ జెండాలు తొలగించి బలూచీ జెండాలు ఎగరవేత

**లాహోర్, మే 8:** పాకిస్తాన్ లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో స్వాతంత్ర్య పోరాటం మరోసారి తెరపైకి వచ్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇందుకు తన కార్యకలాపాలను ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాకిస్తాన్ ప్రభుత్వానికి మరో కొత్త సవాళు ఎదురయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న పరిస్థితిలో ప్రస్తుత పరిస్థితులను బీఎల్ఏ తమకు అనుకూలంగా మార్చుకుంటూ తమకు ప్రత్యేక దేశం కావాలని డిమాండ్‌ను బలంగా వినిపిస్తోంది. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక ప్రజలు పాకిస్తాన్ జెండాను తొలగించి, వాటి స్థానంలో బలూచిస్థాన్ జెండాలను ఎగురవేస్తున్నారు. అంతేకాకుండా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇదివరకే తమకు ప్రత్యేక దేశం కావాలని పాకిస్థాన్ సైనికులపై దాడులు చేసింది. ఒక పక్క భారత ప్రతీకారుల దాడులతో ఒణికిపోతున్న పాకిస్తాన్‌కు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తమ ఆందోళనతో పాక్‌ను మరింత ఉక్కిరిబిక్కిరి చేసేలా కనిపిస్తుంది.

# ఉగ్రవాదాన్ని ఎగదోస్తే.. నూకలు చెల్లినట్లే




**హైదరాబాద్,మే 8(ఆర్ఎన్ఎ):** ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు- పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు- మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు



**హైదరాబాద్, మే 8:** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# పుట్టిన పాపకు సిందూర్ పేరు

### బీహార్‌లో ఓ కుటుంబం నిర్ణయం

**పాట్నా, మే 8:** బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్ తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అనే పేరు పెట్టినట్లు- తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు. కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది మరణించినట్లు- భారత్ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ చర్యకు సిందూర్ అని కేంద్రం నామకరణం చేసింది. అదే రోజు.. కుందన్ కుమార్ మండల్‌కు కుమార్తె జన్మించడంతో ఆమెకు ఈ పేరును పెట్టారు.

# పూర్తిస్థాయి యుద్ధం వస్తే భారత్‌దే విజయం

### అమెరికన్ మాజీ పైలట్ డేల్ స్టార్ట్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మే 8:** పాక్‌తో యుద్ధంలో భారత్‌దే విజయం అంటూ అమెరికా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఓ మాజీ పైలట్ నెట్టింట పెట్టిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. డేల్ స్టార్క్ అనే మాజీ పైలట్ గురువారం ఈ పోస్టు నెట్టింట పంచుకున్నారు. భారత్ గెలుపుపై తన మొత్తం డబ్బును పందెం కాసేందుకు సిద్ధమేనని అన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలను కచ్చితమైన మిసైల్ దాడులతో ధ్వంసం చేసింది. అయినా బుద్ధి తెచ్చుకోని పాక్ ప్రస్తుతం సరిహద్దు వెంబడి కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో పరిస్థితులు ముదిరితే ఎలా అన్న చర్చ మొదలైంది. ఈ విషయంపై డేల్ స్టార్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్, పాక్ పైలట్లు- ఇద్దరితోనూ నేను గతంలో కలిసి పనిచేశా. ఈ పరిస్థితి ముదిరితే మాత్రం భారత్‌కే విజయం దక్కుతుందని నా అభిప్రాయం అని పేర్కొన్నారు. డేల్ కామెంట్స్‌కు పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పాక్ వద్ద అమెరికాకు చెందిన ఎఫ్-16, చైనాకు చెందిన జేఎఫ్-17 విమానాలు ఉంటే భారత్ వద్ద ఫ్రాన్స్‌కు చెందిన అత్యాధునిక రఫేల్ విమానాలు ఉన్నాయి. 4.5 తరం యుద్ధ విమానమైన రఫేల్.. భారత యుద్ధ విమానాల్లో అత్యాధునికమైనది. భారత ఉపఖండ పరిస్థితుల కోసం 13 ప్రత్యేక ఫీచర్లను కూడా రఫేల్‌కు జోడించారు. బియాండ్ విజువల్ రేంజ్ లక్ష్యాలను ధ్వంసం చేసే మెటియార్ మిసైల్స్, ఎల్క్ట్రానిక్ యుద్ధరీతులకు ఉద్దేశించిన సాధనాలు, గొప్ప సామర్థ్యం కలిగిన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థలు ఈ విమానంలో ఉన్నాయి. ఫలితంగా యుద్ధ సమయాల్లో అత్యంత సమర్థవంతంగా ఈ విమానాలు తమ లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక హామర్ బాంబ్స్, స్కాల్ప్ మిసైల్స్‌తో రఫేల్ యుద్ధ విమానాలు శత్రుదేశ మూలమూలాల ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక పాక్‌కు ఎఫ్-16లు విక్రయించేటప్పుడే అమెరికా ఎన్నో ఆంక్షలు విధించింది. భారత్‌పై ఈ విమానాలను వాడొద్దని స్పష్టం చేసింది. ఎఫ్-16ల వినియోగంపై వేయి కళ్లతో నిఘా పెట్టింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న పాక్‌కు ఎఫ్-16ల నిర్వహణ కష్టంగా మారింది. దీంతో, ఎఫ్-16 అన్ని అవసరాలకు వినియోగించుకోలేని పరిస్థితుల్లో పాక్ ఇరుక్కుపోయింది. జేఎఫ్ -17 యుద్ధ విమానాలు ఉన్నప్పటికీ వీటి సామర్థ్యం రఫేల్‌తో పోలిస్తే పరిమితమేనని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఆయుధాలు మోసుకెళ్లే సామర్థ్యం, యుద్ధసమయాల్లో శత్రువుల దాడుల నుంచి తప్పించుకోవడం, సుదూరాన లక్ష్యాలను ధ్వంసం చేసే సామర్థ్యంలో జేఎఫ్-17 రఫేల్‌తో పోలిస్తే వెనకబడే ఉంటోంది.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# మెడికల్ కాలేజీ ద్వారా ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



**ఖమ్మం, మే 8:** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు-ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైౖ విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు-చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ-వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు-చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు-చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు



**న్యూఢిల్లీ, మే 8:** భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.



# జమ్మూ లక్ష్యంగా పాక్ దాడులు

**న్యూఢిల్లీ, మే 8 :** భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజాగా జమ్మూ లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్లతో దాడులకు యత్నిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. జమ్మూలోని ఓ ఎయిర్ స్ట్రిప్‌ను పాక్ లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సాంబా జిల్లాలో పాక్ రేంజర్లు భారీఎత్తున కాల్పులకు తెగబడుతున్నట్లు సమాచారం. పలుచోట్ల భారీగా సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి. కిష్త్వార్, అఖ్నూర్ సహా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీచేసింది.



# దేవుడా మా దేశాన్ని కాపాడు

## పాక్ ఎంపి వేడుకోలు వీడియో వైరల్

**న్యూఢిల్లీ, మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం.. భారత్‌పై దాడులకు విఫలయత్నం చేస్తోంది. పాక్ దాడులను భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. గగనతల రక్షణ వ్యవస్థలనూ ధ్వంసం చేశాయి. ఈ పరిణామాల నడుమ పాక్ పార్లమెంటులో ఓ సభ్యుడు చేసిన వ్యాఖ్యల వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. తమ దేశాన్ని కాపాడాలంటూ దేవుడిని వేడుకుంటున్నట్లు అందులో కనిపిస్తోంది. మన దేశం బలహీనంగా ఉంది. అందుకే ఈ దేశాన్ని కాపాడాలంటూ మనమంతా ఆ దేవుడిని ప్రార్థిద్దాం అంటూ ఎంపీ, విశ్రాంత సైనికాధికారి మేజర్ తాహిర్ ఇక్బాల్ పార్లమెంటు వేదికగా విజ్ఞప్తి చేశారు. మేం నిస్సహాయ స్థితిలో ఉన్నాం. నీ దయ ఉంటే మేం విజయం సాధిస్తాం. ఈ దేశాన్ని రక్షించు. శత్రువును ఓడించే బలాన్ని ఇవ్వు అంటూ ప్రార్థించారు. ఈ వీడియో కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్ నుంచి వరుస పరాభవాలు ఎదు-రవుతున్న వేళ పాకిస్థాన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులను ఈ వీడియో చాటుతోందని పలువురు నెటిజన్లు పేర్కొన్నారు.

# పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా?

## శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో

## పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది

## విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 8:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్ఎ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్‌కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతిదాడి చేశామన్నారు. ఉగ్రసంస్థ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు. పాక్ పౌరులు తమ టార్గెట్ కాదని కేవలం ఉగ్రస్థావరాలు మాత్రమే టార్గెట్ చేశామని విక్రమ్ మిస్రీ వివరించారు.

# గుజరాత్ ఖావ్డా వద్ద డ్రోన్ పేలుడు

అప్రమత్తం అయిన భద్రతా బలగాలు

అహ్మదాబాద్, మే 8: ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుకుచుపడింది. ఈ దాడులతో ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో అనుమానాస్పద పేలుడు సంభవించింది. దీంతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ఖావ్డా ఇండియా బ్రిడ్జి సరిహద్దు ప్రాంతంలో గురువారం ఉదయం డ్రోన్ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, వైమానిక దళ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే డ్రోన్ సరిహద్దు అవతల నుంచి వచ్చిందా లేదా అనేది ఇంకా నిర్ధారించలేదు. అయితే అనుమానాస్పద డ్రోన్ హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను ఢీకొట్టడంతో పేలుడు సంభవించినట్లు-తెలుస్తోంది. డ్రోన్ పేలుడుకు, పాకిస్తాన్‌కు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. భారత్ దాడులను జీర్ణించుకోలేని పాకిస్తాన్.. నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరుపుతోంది. గురువారం కూడా కాల్పులను కొనసాగించింది. అయితే భారత ఆర్మీకి వారికి దీటుగా సమాధానం ఇస్తోంది. పాకిస్తాన్ తిరిగి దాడులు చేయనుందనే సమాచరంతో భారత్ అప్రమైంది. సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో ఇప్పటికే హై అలర్ట్ ప్రకటించింది. పోలీసు సిబ్బందికి సెలవులు రద్దు చేయడంతో పాటూ సెలవులో ఉన్న అధికారులను వెంటనే విధుల్లో హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అలాగే సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.



# బలూచీలో వరుస దాడులు


## ఐఈడీ పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం




**ఇస్లామాబాద్, మే 8:** బీఎల్‌ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్‌ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన 2 దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్‌ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్‌ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్షయంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్‌ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్‌ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

## సంపాదకీయం





# పీవోకే స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి!

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పీవోకే శాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు. ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా.. నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పీవోకేలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ద ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా.. పాక్ వంకర బుద్దిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది. హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

### ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం

### అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్

### దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి

### సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

**న్యూఢిల్లీ, మే 8:** ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ స్ట్రయిక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

### ఇరాన్ విదేశాంగ మంత్రి ఢిల్లీకి చేరిక

**న్యూఢిల్లీ, మే 8:** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ దేశ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ ఇండియాకు వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన భారత్‌కు విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న 20వ ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ-అవ్వనున్నారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ.. అరాగ్చీకి సాదర స్వాగతం పలికింది. ఈ నేపథ్యంలోనే జై శంకర్ తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ' విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీకి సాదర స్వాగతం. ఆయన ఢిల్లీలో జరుగుతున్న ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొనడానికి వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు అవుతోంది. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య సంబంధాలను రివ్యూ చేసుకుని, మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తాం' అని వెల్లడించారు. ఇక, ఈ కార్యక్రమం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరగనుంది. పలు కీలక విషయాలపై రెండు దేశాల మంత్రులు చర్చించే అవకాశం ఉంది. ట్రేడ్, ఎనర్జీ, కనెక్టివిటీ-తో పాటు- రీజనల్ కోఆపరేషన్‌పై చర్చ జరగనుంది. కాగా, అరాగ్చీ ఇరాన్ విదేశాంగ మంత్రిగా 2024లో బాధ్యతలు చేపట్టారు. విదేశాంగ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియా రావటం ఇదే మొదటి సారి. ఈ రోజు జాయింట్ కమిషన్ మీటింగ్ అయిపోగానే ఆయన రాష్ట్రపతి భవన్ వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది మర్మును కలవనున్నారు.

# హెలికాప్టర్ కూలి ఆరుగురు పర్యాటకుల మృతి

**డెహ్రాడూన్, మే 8:** ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళ్తున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు పర్యాటకులు మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఒక ప్రైవేటు హెలికాప్టర్ గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హెలీకాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఆరుగురు మృతి చెందగా.. ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

# సౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

### విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

**న్యూఢిల్లీ, మే 8:** భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చి రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.



# ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం


- కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి




**న్యూఢిల్లీ, మే 8:** ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పుర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు చెబుతున్నారు. రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో ఇతడు కూడా ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చి చేస్తున్న పెర్ల్ కొంత మంది మతపెద్దలను కలిసేందుకు పాక్‌లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్ ఓ హోటల్ నుంచి పెర్ల్‌ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు. అక్కడి నుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఇక 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణ రక్షితః
తెలుగు దినపత్రిక
www.udyamakeratam.com
UDYAMA KERATAM TELUGU DAILY









# పర్సనల్‌గా కలిస్తే ఫీజు తగ్గిస్తా?!



## కీచక ప్రిన్సిపాల్‌పై చెప్పుతో దాడి చేసిన బీఈడీ మహిళా విద్యార్థి?!

- అటెండెన్స్ పేరిట అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజు విషయంలో వివాదాస్పద వ్యాఖ్య!
- కొన్ని రోజుల క్రితం సైతం కీచక ప్రిన్సిపాల్‌పై దాడి జరిగినట్టు సమాచారం
- బీఈడీ కళాశాల మహిళా విద్యార్థులతో వాట్సాప్‌లో ప్రిన్సిపాల్ అసభ్యకర చాటింగ్?!
- ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి? మీరు ఇక్కడి నుండి ఎలా బయట పడతారంటూ బెదిరింపులు?!
- ఆసిఫాబాద్‌లోని బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ అరాచకాలు





**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాల కీచక ప్రిన్సిపాల్‌పై ఒక మహిళా చెప్పుతో దాడి చేసిన ఘటన గురువారం చోటు చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. వివరాల్లోకి వెళ్తే డాక్టర్ రాజేంద్రప్రసాద్ కళాశాలలో బీఈడీ వార్షిక పరీక్షలు సమీపించడంతో అటెండెన్స్ పేరిట ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ ఫీజు విషయం మాట్లాడేటప్పుడు పర్సనల్‌గా కలిస్తే ఫీజు తగ్గిస్తానని చెప్పడంతో ఆగ్రహించిన మహిళా విద్యార్థిని దాడి చేసినట్లు సమాచారం. ఇటీవల 'ఉద్యమ కెరటం' దినపత్రికలో ఫీ'జులం' అనే ప్రత్యేక కథనం ప్రచురుతమైన విషయం తెలిసిందే. ఫీజులు ఎందుకు చెల్లించాలి? అని ప్రశ్నిస్తే.. ఎవరిని చెప్పుకుంటారో చెప్పుకోండి.. ఇక్కడి నుండి మీరు ఎలా బయటపడతారని బెదిరింపులకు పాల్పడిన ఘటనలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై సాక్షాత్తు విద్యార్థులు జిల్లా, రాష్ట్ర అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన లాభం లేకుండా పోయిందని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు కళాశాల యజమాన్యం, ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవ డంతోనే బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ రెచ్చిపోతూ మరో ఘటనకు అవకాశం ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. బీఈడీ కళాశాల యజమాన్యం విద్యార్థులకు గతంలో అనేకసార్లు ఫీజుల విషయంలో ఒత్తిడి తీసుకువస్తే విద్యార్థులు ఎస్టీ కమిషన్ కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. సదరు ప్రిన్సిపాల్ విద్యార్థుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడి అటు యాజమాన్యానికి, సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టజెబుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కళాశాల నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుందని, ఆఅట్టి కళాశాలకు ఈ విద్యా సంవత్సరం అనుమతులు నిరాకరించడంతో, తన పలుకుబడి, ధన బలంతో మళ్లీ అనుమతులు పొందినట్లు తెలుస్తుంది.



### వాట్సాప్ చాటింగ్‌లో అసభ్యకరం?!

డాక్టర్ రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాలలో బీఈడీ చదువుతున్న యువతి, మహిళలకు వాట్సాప్ లో ప్రిన్సిపాల్ అసభ్యకర చాటింగ్ చేయడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక విద్యార్థినులు లోలోప మథన పడుతున్నట్లు తోటి విద్యార్థులు అంటున్నారు. కొద్ది రోజుల క్రితం ప్రిన్సిపాల్ వాట్సాప్ లో అసభ్యకర పదజాలంతో చాటింగ్ చేయడంతో రోడ్డుపై చితకబాదినట్లు తెలుస్తుంది. కళాశాలలో జరుగుతున్న అక్రమ ఫీజులు వసూలు పై కొద్ది రోజుల క్రితం ఒక విద్యార్థి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన విషయం కూడా తెలిసిందే. అధికారులు యాజమాన్యం పై చర్యలు తీసుకోకపోవడంతోనే సదరు కీచక ప్రిన్సిపాల్ ఇలాంటి ఘటనలకు పూనుకుంటున్నాడు. మరోసారి ఇలాంటి ఘటనలు పునర్వృతం కాకుండా సంబంధిత అధికారులు సదరు ప్రిన్సిపాల్ , యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల బాధిత కుటుంబాలు కోరుతున్నారు.



## అంతర్జాతీయ కవి సమ్మేళనంలో రాధాకృష్ణ చారి



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో హైదరాబాద్ త్యాగరాయ గానసభలో గురువారం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆసిఫాబాద్ కవులసంగం ప్రచార కార్యదర్శి, ప్రముఖ కవి, రచయిత, జర్నలిస్ట్ చిలుకూరి రాధాకృష్ణ చారి తన కవితా గానంతో ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటీకాల పురుషోత్తం, లక్ష్యసాధన సమితి చైర్మన్‌ప్రజ్ఞరాజ్, తెలుగుభాష చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ శాలువా, పూలమాలలు, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. రాధాకృష్ణను టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహేమాన్, అక్రిడిటేషన్‌కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ తదితరులు అభినందించారు.




## ఘనంగా అరిగెల వివాహ వార్షికోత్సవం

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** బీజేపీ సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు వివాహ వార్షికోత్సవాన్ని గురువారం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కోట్నాక విజయ్, మండలాల అధ్యక్షులు అరిగెలను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరిన్ని జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, నాయకురాలు సొల్లు లక్ష్మి, బీజేపీ మండల అధ్యక్షులు సుంకరి పెంటయ్య, నాయకులు ప్రసాద్ గౌడ్, మాటూరి జయరాజ్, శ్రీకాంత్, జిల్లాలోని పలు మండలాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.




## పదో తరగతి విద్యార్థులకు సన్మానం

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో పదో తరగతి ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన తాండూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల టాపర్‌గా నిలిచిన ఎంఏ సాఖిబ్(523), విద్యా భారతి హైస్కూల్ విద్యార్థి రియాన్ ఖాన్ (520)ను బీఆర్ఎస్ మండల నాయకులు ఎల్క రాంచందర్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించి, నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దత్తు దొర, అబూ సాద్, పేర్క రాజన్న,దుర్గం శ్రీనివాస్, ఇక్బాల్ హుస్సేన్, ఉప్పుట్ల సంతోష్, బాబుఖాన్ ,సిరాజుద్దీన్, కొల్లూరి తిరుపతి,గౌస్, అజ్జు, అత్తర్ హుస్సేన్,రిజ్వాన్, విద్యార్థుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# కాంగ్రెస్‌లోకి సీనియర్ నాయకురాలు మడావి రమాదేవి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** సోనాల మండలం గన్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు, ఆదివాసి బిడ్డ మాడవి రమాదేవి గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తున్నదని, మహాలక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత బస్సు, 500కు సిలిండర్, వడ్డీలేని రుణాలు, ఇలా గొప్ప పథకాలు అందిస్తూ అభివృద్ధి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బద్దం పోతారెడ్డి, సద్దాం, పాల శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్‌ఐడీతో పరువుతీసిన వ్యక్తి అరెస్ట్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** సోషల్ మీడియాలో ఫేక్ ఐడీ క్రియేట్ చేసి అమ్మాయిని ఇబ్బందులకు గురి చేసిన గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తురత్ గోపాల్ ను అరెస్టు చేసినట్టు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ గురువారం విలేకరుల తెలిపారు. తనను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు తన పరువు తీస్తున్నాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు షీటీం రంగంలోకి దిగిందని ఏఎస్పీ చెప్పారు. సాంకేతిక ఆధారాలతో గుర్తించి అరెస్టు చేసి గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్లు విధించి కేసు నమోదు చేశారన్నారు. విచారణ కొనసాగుతుందని తెలిపారు.

# రైతులకు అన్నదానం



**ఉద్యమ కెరటం, నేరడిగొండ(బోథ్):** బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొర్ల రాజు యాదవ్ గురువారం రైతులకు అన్నదానం చేశారు. దీనిని కాంగ్రెస్‌బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ప్రారంభించి, మాట్లాడారు. అన్నదానం అనేది ఓ బృహత్తర కార్యక్రమన్నారు. బోథ్ వ్యవసాయ మార్కెట్ లో రైతుల కోసం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. రాజు యాదవ్ మాట్లాడుతూ.. కొనుగోళ్లు జరిగినన్ని రోజులు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పసుల చంటి,పోతారెడ్డి,చట్ల ఉమేష్, గాజుల పోతన్న, అబుద్, అబ్రార్, గడ్డల నారాయణ, రహీమొద్దీన్, యూసుఫ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బైకుల వేలం

**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** ఇచ్చోడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుపడ్డ ద్వి చక్ర వాహనాలకు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉండి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో నిర్ణీత సమయానికి హాజరు కావాలన్నారు.

# ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్

**ఉద్యమ కెరటం, పెంచికల్‌పేట:** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం బొంబాయిగూడలో ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ ఓఆర్‌ఎస్‌ప్యాకెట్స్, ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేశారు. వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రకాశ్‌తెలిపారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ సురేశ్, పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గోపాల్, గ్రామస్తులు లచ్చన్న, కమలాకర్, ఆబిద్, భగీలాల్ వెంకటేష్ తదితరులున్నారు.



# ఇండ్ల జాబితాలో అర్హులే ఉండాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** నిరుపేదలకు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల లబ్ధిదారుల పేర్లు మాత్రమే ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ పట్టణంలో 5వ వార్డు పరిధిలో గల బజార్ వాడి లోని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు గల దరఖాస్తుదారురాలు సాహెరా బేగం ఇంటిని సందర్శించి దరఖాస్తుదారు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల లబ్ధిదారులకు సొంత ఇంటి స్థలం కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇండ్లను తామే నిర్మించుకోవాలని, పనులు పూర్తయిన ప్రకారంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రూపొందుతున్న అర్హుల జాబితాలో అర్హత కలిగిన వారి పేర్లు మాత్రమే ఉండాలని, వివరాలు ఉండకూడదని పరిశీలన అధికారి రాజ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూసమస్యల పరిష్కారం

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్





ఉద్యమ కెరటం, పెంచికల్ పెట్: ప్రభుత్వం భూ సమస్యల పరిష్కార కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలో పైలెట్ మండలం గా ఎంపికైన పెంచికల్ పేట మండలం పోట పల్లి కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు ఉన్న రైతులు నిర్ణీత నమూనాలు దరఖాస్తులను సమర్పించాలని, ఈ దరఖాస్తుల వివరాలను నమోదు చేసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే గ్రామాలలో 2 రోజుల ముందు నమూనా దరఖాస్తులను పంపిణీ చేస్తామని, ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కవిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ రవాణా జరగకుండా సరిహద్దుల వద్ద చర్యలు

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్



**ఉద్యమ కెరటం, సిర్పూర్(టీ):** ధాన్యం అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని సిర్పూర్(టీ) మండలం వెంకటరావుపేటలో మహారాష్ట్ర సరిహద్దులో వెంకట్రావుపేట- పొడ్సా వంతెన వద్ద సరిహద్దు చెక్‌పోస్టును ఆయన సందర్శించారు. మహారాష్ట్ర నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా, సన్న బియ్యం అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే పోలీస్, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల అధికారి సాధిక్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌డీటీ శ్రీనివాస్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



**ఉద్యమ కెరటం, కౌటాల :** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని కౌటాల మండలం సాండ్ గాం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ, రిజిస్టర్ నిర్వహణ, తూకం యంత్రాలను పరిశీలించారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాలనుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి సాదిక్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఐకేపీ ఏపీఎం ముక్తేశ్వర్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ బెల్లంపల్లి నూతన కమిటీ ఎన్నిక


**ఉద్యమ కెరటం,బెల్లంపల్లి:** టీడీపీ బెల్లంపల్లి నూతన కమిటీలను గురువారం ఆ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వాసాల సంపత్, ఓరగంటి భార్గవరామ్ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. పరిశీలకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికే పదవులు దక్కుతాయని, సీనియర్, జూనియర్ అని చెప్పుకుంటూ తిరిగితే ప్రయోజనం ఉండదన్నారు. నూతన అధ్యక్షుడిగా మణిరాంసింగ్, ప్రధాన కార్యదర్శిగా జీవరత్నం, కోశాధికారిగా అంబాల మహేందర్, తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లేష్, కోశాధికారి బీర్కూరు శ్రీనివాస్, నేన్నెల మండల అధ్యక్షులు ఠాకూర్ గణేష్ సింగ్, ఉపాధ్యక్షులు శంకర్, కోశాధికారి రాములు, బెల్లంపల్లి రూరల్ అధ్యక్షులు గద్దల నారాయణ, కాసిపేట మండల్ సోగాల సాగర్, కన్నెపెల్లి మండల అధ్యక్షులు గోమాస పోషమల్లు లను అధికారికంగా ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY










# నిఘా నిర్లక్ష్యం!

### హార్డ్‌డిస్క్‌లేక రికార్డు కాని వైనం
### చాక్‌పల్లిలో లోపించిన నిఘా వ్యవస్థ
### అలంకారప్రాయంగా కెమెరాలు, టీవీలు
### అభద్రతాభావంలో గ్రామస్తులు

**ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ):** మండలంలోని చాక్‌పల్లి గ్రామంలో నిఘా వ్యవస్థ లోపించింది. కెమెరాలు, టీవీలు ఉన్నా.. హార్డ్‌డిస్క్‌లేకపోవడంతో ఏ దృశ్యం రికార్డు కావడం లేదు. చాక్ పల్లి గ్రామం జాతీయ రహదారికి ఇరువైపులా ఉంది. నిర్మల్ నుండి భైంసా వెళ్లే మార్గంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అన్ని గ్రామాల్లో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా గ్రామంలో ఉన్న నిఘా నేత్రాలు పనిచేయకపోవడంతో గ్రామస్తులు చొరవ తీసుకొని సరి చేశారు. అయినా హార్డ్ డిస్క్ లేకపోవడంతో వీడియో రికార్డు దృశ్యాలు నమోదు కాకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గతంలో గ్రామం నుంచి పశువులు దొంగలించడం, నిలిచి ఉన్న ట్రాక్టర్ల నుంచి డీజిల్ దొంగలించడం.. గ్రామపంచాయతీ కార్యాలయం ముందర నుంచి ట్రాక్టర్ బ్యాటరీ దొంగలించడం లాంటివి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇన్ని జరుగుతున్నా అధికార యంత్రాంగం సీసీ కెమెరాల నిర్వహణపై దృష్టి సారించకపోవడంతో గ్రామస్తులు అభద్రత భావానికి లోనవుతున్నారు. కావాలనే నిఘా నేత్రాలను నిర్వీర్యం చేస్తున్నారా? ఇంతటి నిర్లక్ష్యంతో భవిష్యత్తులో ఏమైనా ప్రమాదాలు, ఆ సాంఘిక కార్యకలాపాలు జరిగితే గుర్తించడం ఎలా? అనేది పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఇకనైనా జిల్లా యంత్రాంగం స్పందించి, దృశ్యాలు రికార్డు అయ్యేలా హార్డ్ డిస్క్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## అడవి ఆక్రమణదారుడి రిమాండ్



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** ఎలాంటి అనుమతి లేకుండా అటవీ సంపదను ధ్వంసం చేస్తూ పోడు వ్యవసాయం సాగు చేస్తున్న బెజ్జూర్ మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామానికి చెందిన మెస్రం శంకర్‌కు సిర్పూర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉల్లం అజయ్ గురువారం 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్‌ఓ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. శంకర్ ఎలాంటి అనుమతి లేకుండా అటవీ సంపదను ధ్వంసం చేస్తూ పోడు వ్యవసాయం సాగు చేస్తుండగా, అతనిని అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పర్చారు.

## నాటు సారా ముడి సరుకు స్వాధీనం



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని లంబాడిగూడలోని కిరాణ షాపులో విక్రయిస్తున్న నాటుసారా ముడి సరుకును స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్‌సీఐ రవి తెలిపారు. పక్కా సమాచారం మేరకు గ్రామంలోని కిరణా షాపులో 350 కిలోల నల్ల బెల్లం, 30 కిలోల పటికను పట్టుకున్నారు. అలాగే, మరో వ్యక్తి నుంచి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు పీ లోభానంద్, ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.




## లక్కీ డిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ :** మండలంలోని బలగాల బాలురు-1, బాలురు-2 తెలంగాణ మైనారిటీ గురుకులలో గురువారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ కేటగిరీలోని 5వ తరగతి నాన్ మైనారిటీ సీట్ల కోసం లక్కీ డిప్ నిర్వహించారు. ఈ లక్కీ డిప్ లో బాలురు-1లో 20 విద్యార్థులు, బాలురు-2లో 20 విద్యార్థులకు ఎంపికచేశారు. ఎంపిక చేయబడిన విద్యార్థులు అడ్మిషన్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎండబ్ల్యూవో నదీమ్ ఖుద్దూస్, ఆర్‌ఎల్సీ పుష్పలత, డీఏసీ ఎండీ రిజ్వాన్, ప్రిన్సిపాళ్లు షగుఫ్తా ఫిర్దౌస్, రోమిప్రతిభ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఇంటర్ విద్య

**వేమనపల్లి:** పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు వేమనపల్లి మండల కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో 2025-26 సంవత్సరానికిగాను ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)గ్రూప్ ఇంగ్లీష్ మీడియం సాంక్షన్ అవడం జరిగిందని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మయూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కేవలం 40 సీట్లు మాత్రమే కలవని అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని కోరారు.ఇట్టి కోర్సుకు కావలసినవి ఆన్లైన్ పది మెమో,బోనోఫైడ్,ఆధార్ కార్డు జిరాక్స్,ఆదాయ ధ్రువీకరణ పత్రం,రెండు పాస్ ఫోటోలు తీసుకురావాలని కోరారు.పూర్తి వివరాల కొరకు ఫోన్.నం 8919332879, 9866345179, 9505445710, 9059043447

# తాగునీటి సరఫరాలో సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** వచ్చే నెలన్నర పాటు గ్రామాల్లో తాగునీటి సరఫరాలో సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాగునీరు సరఫరాపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్, పంచాయతీ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెలన్నర పాటు వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు తాగు నీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్న చోట స్థానిక వాటర్ సోర్సెస్లను వాటర్ ట్యాంకర్లను వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, నీరువృథా కాకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జీపీల వారీగా ఎక్కడెక్కడ విద్యుత్ అసౌకర్యం, భగీరథ నీటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో మిషన్ భగీరథ నీరు ఓపెన్ వెల్స్ నల్లా ద్వారా వచ్చే నీరు వృథా కాకుండా వాటర్‌మెన్ల ద్వారా నిరంత పర్యవేక్షణ చేయాలన్నారు. లీకేజ్‌లు ఏమైనా ఉంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, నిరంతరం నీటి సరఫరా జరగాలన్నారు. ఈ సమీక్షలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శ్రవాణ్, డీపీవో శ్రీలత, డీఎల్పీవో ఫణీంద్ర, మున్సిపల్ సిబ్బంది, డీఈ, ఏఈ, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు

**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ కార్యాలయంలో బెల్లంపల్లి ఆర్డీవో అధ్యక్షతన గురువారం ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ఎంపీడీవో మహేందర్, కాంగ్ఎస్‌మండల నాయకులు ముత్తే భూమన్న, దూడం మహేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమండ్లపల్లి భరత్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇంత నిర్లక్ష్యమెందుకు?

### పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు
### అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం!



**ఉద్యమ కెరటం , గంభీరావు పేట :** గంభీరావు పేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లేదారిలో గత మూడు రోజుల క్రితం భారీ ఈదురు గాలికి వర్షానికి రోడ్డు పక్కనే ఉన్న చెట్టు రోడ్డు పైన పడడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లే పాదచరులకు, వృద్ధులకూ , చిన్న పిల్లలకు , వాహనదారులకు ఎంతో ఇబ్బందిగా ఉండడంతో స్థానిక మేజర్ గ్రామపంచాయతీ అధికారులకు పలువురు చెట్టు పడి పోయిందని వెంటనే చెట్టు ని తొలగించండి అని వేడుకున్న ఇంతవరకు గ్రామపంచాయతీ అధికారులు స్పందించలేరని ఇలా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని వాపోతున్నారు. ప్రజల సమస్యలకు తీర్చేందుకే అధికారులు ఉన్నారు, కానీ మండల కేంద్రంలో ఎందుకు పట్టించుకోవడం లేరని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత మూడు రోజుల క్రితం గాలి వానలకు పడిపోయిన చెట్టుని తొలగించి సమస్య పరిష్కరించడం లేదు. దీంతో అధికారులు ఎంత శ్రద్ధతో విధులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. నిర్భయం.. నిష్పక్షపాతం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# క్లైమాక్స్‌కు ఐపీఎల్ 2025

## నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫామ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్లేఆఫ్స్ రేస్ ఉత్కంఠభరితంగా మారింది. మే 8, 2025 నాటికి, కొన్ని జట్లు ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరికొన్ని జట్లు పోటీలో నిలిచేందుకు చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. క్రింద ప్రతి జట్టు యొక్క ప్రస్తుత స్థితి, ప్లేఆఫ్స్ అర్హత శాతం, మిగిలిన మ్యాచ్‌లు, అవసరమైన విజయాల వివరాలు ఉన్నాయి. ప్రస్థుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 98.2% ఇక టాప్ 2 ఫినిష్: 73.6% గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను డిల్లీ క్యాపిటల్స్ (మే 11), లక్నో సూపర్ జెయింట్స్ (మే 14), %జం% చెన్నై సూపర్ కింగ్స్ (మే 18) న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. ప్రస్థుతం 2వ స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం: 99.1% ఇక టాప్ 2 ఫినిష్: 69.0% గా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మిగిలిన మ్యాచ్‌లను లక్నో సూపర్ జెయింట్స్ (మే 9), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 13), కోల్కతా నైట్ రైడర్స్ (మే 17) న ఆడనుంది. కాగా ఈ మ్యాచ్ ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. ప్రస్థుతం 3వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్లేఆఫ్స్ అర్హత శాతం: 88.0% ఇక టాప్ 2 ఫినిష్: 37.6% గా ఉంది. పంజాబ్ కింగ్స్ మిగిలిన మ్యాచ్‌లను డిల్లీ క్యాపిటల్స్ (మే 8), ముంబై ఇండియన్స్ (మే 11), రాజస్థాన్ రాయల్స్ (మే 16) న ఆడనుంది. పంజాబ్ కింగ్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తెంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. ప్రస్థుతం 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 69.9% ఇక టాప్ 2 ఫినిష్: 13.3% గా ఉంది. ముంబై ఇండియన్స్ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 11), డిల్లీ క్యాపిటల్స్ (మే 15) తో ఆడనుంది. ముంబై ఇండియన్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా వెళ్తుంది, టాప్ 2 ఫినిష్‌కు రెండు విజయాలు అవసరం . ప్రస్థుతం 5వ స్థానంలో ఉన్న డిల్లీ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 42.6% గా ఉంది. ఇక టాప్ 2 ఫినిష్: 5.2% ఉంది. డిల్లీ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 8), గుజరాత్ టైటాన్స్ (మే 11), ముంబై ఇండియన్స్ (మే 15) తో ఆడనుంది. 3 విజయాలు ప్లేఆఫ్స్ ఆశలను నిలుపుతాయి, ప్రత్యక్ష పోటీదారులపై విజయాలు అవసరం. ప్రస్థుతం 7వ స్థానంలో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 0.7% గా ఉంది. టాప్ 2 ఫినిష్: 0.0% గా ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన మ్యాచ్‌లను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మే 9), గుజరాత్ టైటాన్స్ (మే 14), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 18) న ఆడనుంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించాల్సి ఉంటుంది. అంతే కాదు నెట్ రన్ రేట్‌ను గణనీయంగా మెరుగుపరచాలి.

# టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన నితీష్ రాణా

## రాజస్థాన్ జట్టులోకి లువాన్-డ్రే ప్రిటోరియస్



రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ 2025 చాలా దారుణంగా ఉంది. ఆ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు రాజస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. నిజానికి నితీష్ రాణా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. నితీష్ రాణా స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన బలమైన ఆటగాడిని జట్టులో చేర్చారు.రాజస్థాన్ స్టార్ ఆటగాడు నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రాజస్థాన్ రాయల్స్ 19 ఏళ్ల దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం ఆటగాడు లువాన్-డ్రే ప్రిటోరియస్‌ను జట్టులోకి చేర్చుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఉన్నారు. ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు ఉండగానే.. మరో ఎడమచేతి వాటం బ్యాటర్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేర్చుకుంది.లువాన్ ఇప్పటికే దక్షిణాఫ్రికా ప్రీమియర్ టీ20 క్రికెట్ లీగ్ అయిన %బూూ%20లో పార్ల్ రాయల్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. %బూూ%20 2025లో ప్రిటోరియస్ క్రికెట్ అభిమానులలో చాలా ఖ్యాతిని సంపాందించాడు. తన మొదటి ఎలైట్ ఫ్రాంచైజ్ టోర్నమెంట్ ఆడిన ఈ యువకుడు 166.81 స్ట్రైక్ రేట్‌తో 397 పరుగులు సాధించాడు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.ఈ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బంది పడుతోంది. కెప్టెన్ సంజు శాంసన్ కూడా గాయం కారణంగా అనని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఇది కాకుండా రాజస్థాన్ రాయల్స్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ కూడా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరంగా ఉన్నాడు.



# వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర

## మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిన బాధలో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్‌కు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. అభ్యంతరకరంగా సిగ్నల్ చేసినందుకుగాను అతడిపై కొరడా ఝుళిపించింది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 48, 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు తీశాడు. ఛేజింగ్‌లో చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లకు 183 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 52, 4 ఫోర్లు, 4 సిక్సర్లు)తో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. వైభవ్ అరోరాకు మూడు వికెట్లు దక్కాయి. అయితే ఈమ్యాచ్‌లో బ్రెవిస్‌ను ఔట్ చేసిన తరవాత ఇక ఇక్కడి నుంచి వెళ్లిపో అన్నట్లుగా వరుణ్ చేతితో సంజ్ఞ చేశాడు. తాజాగా దీనిపై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. ఐపీఎల్ ప్లేయర్ల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించినందుకుగాను అతనికి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అతను పాల్పడిన నేరం ఆర్టికల్ లోని 2.5లోని లెవల్ 1 కిందకి వస్తుందని మ్యాచ్ రిఫరీ నిర్ణయించి, జరిమానా విధించి, ఒక డీ మెరిట్ పాయింట్ కూడా కేటాయించినట్లు పేర్కొంది. రిఫరీ నిర్ణయమే ఫైనల్ అని దీనిపై ఇక వాదోపవాదాలకు అవకాశం లేదని తెలిపింది. ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు ఐదు విజయాలు, ఒక రద్దుతో కలిపి 11 పాయింట్లతో ఉంది. లీగ్‌లో ఇంకా 2 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ఆడాల్సిన మ్యాచ్‌ల విషయానికొస్తే ఈనెల 10న హైదరాబాద్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌తో అలాగే 17న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో బెంగళూరులో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్ లు గెలవడంతోపాటు మిగతా జట్ల ఫలితాలు కూడా కేకేఆర్ కు అనుకూలంగా రావాల్సి ఉంది. ఏదేమైనా మూడుసార్లు చాంపియన్ గా నిలిచిన కేకేఆర్ ఈసారి మాత్రం ప్లే ఆఫ్స్ కు చేరుకోవడం చాలా కష్టంగా మారింది. ఇక ఈ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్ రైజర్స్ ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ ఆదివారం వరకు ప్లే ఆఫ్ విషయంలో మరింత క్లారిటి వచ్చే అవకాశముంది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ టాప్ ప్లేస్ లో నిలిచింది.

# కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?

## ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి. వర్క్‌లోడ్‌లో భాగంగా అతను రెండు టెస్ట్‌ల వరకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో ఒకరి టెస్ట్ కెప్టెన్సీ దక్కవచ్చు. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తే కేఎల్ రాహుల్‌కు టెస్ట్ కెప్టెన్సీ దక్కుతుంది. అలా కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటే శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు దక్కుతాయి.ఓపెనర్‌గా రోహిత్ శర్మ స్థానంలో సాయి సుదర్శన్ భారత జట్టులోకి రావచ్చు. అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటర్లుగా అవకాశం అందుకోనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కవచ్చు. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా ఎంపికవచ్చు. జూన్ 20 నుంచి భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2007 తర్వాత భారత్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవలేదు.

### ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టు అంచనా

కేఎల్ రాహుల్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్.



# నేను ఉన్నా రోహిత్‌ను తప్పించేవాడిని

## మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి మంచి పని చేశాడని మాజీ చీఫ్ సెలెక్టర్, తెలుగు కామెంటేటర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. తాను సెలెక్టర్‌గా ఉన్నా ఇదే చేసేవాడినని తెలిపారు. 12 ఏళ్ల టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ బుధవారం వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. సింపుల్‌గా ఇన్‌స్టా స్టోరీలో రోహిత్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. తనకు అండగా నిలిచిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రం కొనసాగుతానని చెప్పాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం హిట్ మ్యాన్ పొట్టి ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే.టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మకు మాజీ క్రికెటర్లు, సహచర ఆటగాళ్లు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు మరింత మంచిగా ఉండాలని ఆకాంక్షించారు. అతని ఫ్యాన్స్ మాత్రం కాస్త నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానెల్‌లో మాట్లాడిన ఎమ్మెస్కే ప్రసాద్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించి మంచి పనిచేశాడు. 200 శాతం ఇది సరైన నిర్ణయం. ఎందుకంటే ఇంగ్లండ్ పర్యటనతో కొత్త డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ మొదలవుతుంది. ఇలాంటి సమయంలో ఫామ్‌లో లేని రోహిత్ శర్మను జట్టులో కొనసాగించడం సరికాదు. అంతేకాకుండా అతని వయసు 38 ఏళ్లు. ఈ సైకిల్ పూర్తయ్యేసరికి 40 ఏళ్లకు వస్తాడు. ఇలాంటి పరిస్థితుల్లో అతని జట్టులోకి తీసుకోవడం సరైనది కాదు. నాకు తెలిసి సెలెక్టర్లు ఇదే విషయంపై రోహిత్‌కు సంకేతం ఇచ్చి ఉండొచ్చు. లేకుంటే ఇంత పెద్ద నిర్ణయం తీసుకునేవాడు కాదు.ఆస్ట్రేలియా పర్యటనలో కూడా మరో సిరీస్ ఆడుతాడని రోహిత్ చెప్పాడు. అలాంటి రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించాడంటే మరికొద్ది రోజుల్లోనే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. నేను సెలెక్టర్‌గా ఉన్నా ఇదే చేసేవాడిని. కుర్రాళ్లకు అవకాశం ఇచ్చేందుకు సీనియర్లు తప్పుకోవాల్సిందే. సరైన సమయంలో రోహిత్ గౌరవంగా తప్పుకున్నాడు.'అని ఎమ్మెస్కే ప్రసాద్ చెప్పుకొచ్చాడు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షణ రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY






# పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్

### వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయ-ులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీ-య గాయనీగాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.



# నా మహాభారతంలో నేనే కృష్ణుడిని

### మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు.అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.



# ఇట్స్ న్యూ బిగినింగ్..

### సమంత ఆసక్తికర పోస్ట్

ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు-బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.



# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి

### జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా వ్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, ÷ఎఎ÷్ఱ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

# పిల్లలను కనడం.. ఓ పెద్ద టాస్క్: దీపిక



బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క-టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.